పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి
శ్రీ.పి. చిన్న తాతయ్య,
మిషన్ డైరెక్టర్ ,
గుంటూరు . ఆంధ్రప్రదేశ్.

వరకు
అందరు జిల్లా పథక సంచాలకులకు
మరియు VMC PO
ఆంధ్రప్రదేశ్.

**ఆర్.సి.నే 539/ ఏ.పి.మెప్మా/ డి/2016-17.**

విషయము: మెప్మా- పట్టణ ప్రాంతాలలో ప్రతి 25 కుటుంబాలకు ఒక point person (సంఘ మిత్ర / సంక్షేమ మిత్ర) ఎంపిక గురించి.

సూచిక. గవర్నింగ్ కౌన్సిలింగ్ సమావేశము.

గవర్నింగ్ కౌన్సిల్ సమావేశము నందు గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా) మరియు ఇతర ప్రభుత్వం విభాగాలు ద్వారా అమలు చేయుచున్న సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రభుత్వ విధానాలు అర్హులైన ప్రతికుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలనే వుద్దేశంతో మెప్మా లో ఉన్న సంఘాల నుండి ప్రతి 25 కుటుంబాలకు ఒక point person (సంఘ మిత్ర / సంక్షేమ మిత్ర) ను ఎంపిక చేయవలెనని ఆదేశించియున్నారు. సదరు ఆదేశాల మేరకు ప్రతి 25 కుటుంబాలకు 1 పాయింట్ పర్ న్స్ ఎంపిక చేయుటకు నిర్ణయించడమైనది. ఈ ఎంపికచేయబడు సంఘ సభ్యురాలు సేవా దృక్పథం కలిగివుండాలి, ప్రభుత్వానికి, ప్రజలకువారధిగాఉంటు తనకు కేటాయించిన 25 కుటుంబాలకు నమ్మకమైన మిత్రురాలిగా, ఉండాలి. వారికి ప్రతి పనిలో సహాయకారిగా ఉండవలెను. ఈ ఎంపిక పక్రియ 1-10-2017 నుండి 20-10-2017 లోపు పూర్తి చెయ్యవలయును. అలాగే పట్టణాల వారిగా సంఘ మిత్ర / సంక్షేమ మిత్ర ఎంపిక క్యాలెండర్ 30 వ తేది లోపులగా మెప్మా ప్రధాన కార్యాలయము నకు పంపాలి.

**Point person ఎంపిక కు అర్హతలు:-**

1. పొదుపు సంఘంలో సభ్యురాలై ఉండాలి.
2. నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి
3. చదవటం, వ్రాయట తెలిసి ఉండాలి.కనీసం 10 వ తరగతి వరకు చదివి ఉండేవారికి ప్రాదాన్యత ఇవ్వాలి .
4. 35సం. పై నుండి 50 సం,, లోబడి ఉండాలి.

5. ప్రభుత్వం చేపట్టిన అన్ని కార్యక్రమాల పై అవగాహన కలిగి ఉండాలి, ఆ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకుని వెళ్ళే విషయం పై పరిజ్ఞానం కలిగి ఉండాలి.
6. ప్రభుత్వం పట్ల, ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల సానుకూల దృక్పథం కలిగి ఉండాలి.
7. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి గా పని చేయుటకు సిద్ధంగా ఉండాలి.
8. ప్రభుత్వం/ ప్రాజెక్టు ఇచ్చే శిక్షణా కార్యక్రమాలకు తప్పకుండా హాజ ర వ్వాలి.
9. చొరవ,ఓర్పు, మరియు సహనంతో, నీతి, నిజాయితీ తో, అంకిత భావం, సేవా భావంతో ప్రతిఫలాపేక్ష లేకుండా పారదర్శకతతో పనిచేయ గలిగినవారై ఉండాలి.
10. తనకు కేటాయించిన 25 కుటుంబాల యొక్క పరిస్థితులను అర్థం చేసుకోగలిగినవారై వుండాలి.

<u>సంఘ మిత్ర (Point person ) ఎంపిక విధానం:-</u>

- సంఘ సభ్యుల సమావేశాలలో నే సంఘ మిత్ర Point person ను ఎంపికచెయ్యాలి.
- కమ్యూనిటి ఆర్గనైజేర్ తన పరిధిలోని 5 (SHGs) సంఘాల సభ్యులను ఒక గ్రూపు గా సమావేశామును ఏర్పాటు చేసి, నలుగురు Point person లను ఎంపిక చేసి, మరియు విధి విధానాలతో తీర్మానం చేయించాలి.ఒక రోజుకు మూడు సమావేశాలు మాత్రమే చెయ్యవలెను.అనగా ఒకొక్క సమావేశానికి 5సంఘాల లెక్కన రోజుకు 15 సంఘాలు పూర్తి చెయ్యవలెను.
- 5 సంఘాలను ఒక చోట సమావేశ పరిచినప్పుడు 4 గురు సంఘ మిత్రలను ఎంపిక చేసేక్రమంలో వీలైనంత వరకు 4 సంఘాల నుంచి 4 గురిని ఎంపిక చెయ్యవచ్చు. ఒక వేళ సరియైన వ్యక్తి కొన్నిసంఘాలలో లేనప్పడు. ఒకే సంఘం నుండి ఇద్దరు లేక ముగ్గురిని ఎంపిక చెయ్యవచ్చును.ఎంపిక చేసేటప్పుడు నిజాయితీ,వాక్ చాతుర్యం, ఆ ప్రాంతంలో సామాజికవర్గం లాంటి అంశాలను ప్రాతిపదికచేసుకోవలెను.
- ఈ యొక్క సంఘ మిత్ర ఎంపిక పూర్తిగా సి.ఓ. అధ్వర్యంలో జరగవలెను.
- పట్టణ ప్రాంతంలో పనిచేస్తున్నటి.యమ్.సి. లు రోజుకు కనిసం 5 ఎంపిక సమావేశాలకు హాజరై పర్యవేక్షణ చెయ్యవలెను.
- ప్రాజెక్టు డైరెక్టర్ ప్రతి రోజు వీలైనన్నిఎంపిక సమావేశాలకు హాజరై జియో ట్యాగింగ్ ద్వారా తెలియపరచాలి.
- ప్రతి డి,యమ్.సి., ఎ. డి,యమ్.సి. లు కనిసం ప్రతి రోజు 5 సమావేశాలకు హాజరై పర్యవేక్షణ చెయ్యాలి.

- ఆ తీర్మానాలను SLF మరియు TLF లకు పంపి సంబంధిత సమచారంను ఆన్ లైన్ లో పొందుపరచవలెను.
- Point person ల ఎంపిక ప్రాజెక్టు డైరెక్టర్స్, టి. ఇ. మరియు టి.యం.సి. ల పర్యవేక్షణలో జరగవలెను.

**<u>విధులు – భాధ్యతలు:-</u>**

1.ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారమును సేకరించుకోవలెను.

2.ప్రభుత్వం ద్వారా అమలగుచున్న అన్ని కార్యక్రమాల వివరాలను ప్రతి కుటుంబం కు చేరే విధంగా చూడాలి.

3.సంక్షేమ పథకాలను అర్హత గల ప్రతి కుటుంబానికి అందేలా చూడాలి.

4.సంఘ సభ్యులకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను గుర్తించి, వాటిని ఇప్పించాలి.

ప్రతి సంక్షేమ పథకానికి సంబధించిన దరఖాస్తులు ఆమె వద్ద వుంచాలి.

5. పట్టణ స్థాయి సమదార కిట్ ను పాయింట్ పర్సన్ వద్ద వుంచాలి.

**<u>అనర్హతలు:</u>**

- ఎంపికైన పాయింట్ పర్సన్ ( సంఘ మిత్ర ) ప్రభుత్వ చేపట్టుచున్న సంక్షేమ కార్యక్రమాల పై వ్యతిరే భావం కలిగివుం డేవారు
- ప్రజల వద్దకు సంక్షేమ కార్యక్రమాలను చేర్చలేని వారు.
- అర్థిక లావాదేవీలను దుర్వినియోగ పరిచేవారు.

మిషన్ డైరెక్టర్,

మెప్మా .

26. 9. 2017